ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.16.06.2025 సమయం.1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోది సైప్రెస్ లో విజయవంతంగా పర్యటనను ముగించుకొని ఈ సాయంత్రం కెనడా కు బయల్దేరి వెళ్లారు. రేపు జి-7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు.
2. 16 వ జన గణనకు గెజిట్ నోటిఫికేషన్ను కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది.
3. మన దేశం విపత్తు నిర్వహణ రంగంలో భౌగోళిక నేతగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
4. సౌరాష్ట్ర, కచ్ లోని కొన్ని ప్రాంతాల్లో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

PM CANADA VISIT

ప్రధానమంత్రి  నరేంద్రమోది సైప్రస్ లో విజయవంతంగా పర్యటనను ముగించుకొని ఈ సాయంత్రం కెనడాలోని కననాస్కిస్ కు బయల్దేరి వెళ్లారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు పర్యటిస్తున్న మోది... రేపు జి-7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. అలాగే పలు ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. జి-7లో పాల్గొనడం ప్రధానమంత్రికి ఇది వరుసగా ఆరవసారి. ఇంధన భద్రత, ఏఐ ఎనర్జీతో సహా సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, సంబంధిత అంశాల గురించి జి-7  ఆహ్వానిత దేశాల నాయకులు, అంతర్జాతీయ సంస్థలతో మోది చర్చిస్తారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలు ఫ్రాన్స్, యునైటెట్ స్టేట్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా, యూరోపియన్ యూనియన్ దేశాలు జి-7 సదస్సులో పాల్గొంటాయని ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ప్రపంచ ఆర్థిక భౌగోళిక సమస్యలపై ప్రతి ఏటా ఈ జి-7 సదస్సులో చర్చించడం ఆనవాయితీగా వుంది.

ఎన్.ఎస్.డి.

GOVT-CENSUS

16 వ జన గణనకు గెజిట్ నోటిఫికేషన్ను కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసింది. లదాఖ్ కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో మంచు కురిసే ప్రాంతాల్లో మినహా దేశంలో ఇతర అన్ని ప్రాంతాల్లోనూ 2027 మార్చి 1వ తేదీ నుంచి జన గణన ప్రారంభమైనట్లు రెఫరెన్స్ తేదీని నిర్ధారించినట్లు హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో పేర్కొంది. తొలి దశలో ప్రతి ఇంటి గణనను చేపట్టి, ఆ ఇంటి స్థితిగతులను, ఆస్తులను, సౌకర్యాల వివరాలను సేకరిస్తారు. రెండవ దశలో జనాభా గణన, ప్రతి ఇంట్లో ఒక్కొక్కరి ఆర్థిక, సామాజిక, తదితర వివరాలను సేకరిస్తారు. 34 లక్షల ఇన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు, లక్షా 30 వేల జనాభా గణన సిబ్బందిని వినియోగిస్తారు. మొబైల్ అప్లికేషన్ ను ఉపయోగించి డిజిటల్ రూపంలో జనాభా లెక్కలు చేపడతారు.

NSD

BJP- KARNATAKA GOVT

కర్నాటకలో కుల గణన మరొక సారి చేపట్టాలని ఆ రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి ఈరోజు తీవ్రంగా గర్హించింది. బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఈరోజు న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ కు ఓబిసీలు ఓటు బ్యాంకులని అన్నారు. గతంలో ఆ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణనకు 165 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగ పర్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఓబిసీ వర్గాలను మభ్యలో పెడుతుందని భూపేంద్ర యాదవ్ ఆరోపించారు. ఆ పార్టీకి నిజాయితీ వుంటే కాక కాలేల్కార్ కమిషన్ తరువాత మరే ఇతర కమిషన్ ను ఎందుకు నియమించలేదని మంత్రి ప్రశ్నించారు.

ఎస్.ఎస్.డి.

HM-CONFERENCE

మన దేశం విపత్తు నిర్వహణ రంగంలో భౌగోళిక నేతగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విపత్తు నిర్వహణ, విపత్తు స్పందన దళాల కమిషనర్ల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... విపత్తు నిర్వహణలో ఎవరికీ హాని జరగకూడదనే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. గత పదేళ్లలో భారత విపత్తు నిర్వహణ ప్రతిస్పందన గురించి చెప్పాల్సి వస్తే, పరివర్తనాత్మక మోది ప్రభుత్వ దశాబ్దంగా అభివర్ణించవచ్చని అన్నారు. వేగవంతమైన, సమర్థవంతమైన విపత్తు నిర్వహణ రంగంలో చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. వచ్చే 90 రోజుల్లో ప్రతి జిల్లాలో విపత్తు యాజమాన్య ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ కమిషనర్లను కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోరారు.

NSD

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

ROZGAR MELA-SKILL

నూతన విద్యా విధానం – విద్యా నైపుణ్యాభివృద్ధిపై సంపూర్ణ దృష్టి పెట్టిందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయమంత్రి జయంత్ చౌదరి చెప్పారు. యువతకు ఈనాడు ఎన్నో అవకాశాలు వున్నాయని, స్వయం ఎదుగుదలపై వారు దృష్టి కేంద్రీకరించి, శ్రమించాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులో ఈరోజు రోజ్ గార్ మేళ, పి.ఎమ్.అప్రంట్ షిప్ మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... కేంద్రం నైపుణ్య విధానాలన్నింటిని తెలంగాణలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయమంత్రంతో, యువత ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో సమాజంలో అన్ని వర్గాల ప్రజల సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించేందుకు రోజ్ గార్ మేళాను నిర్వహిస్తున్నట్లు జయంత్ చౌదరి చెప్పారు.

(బైట్ జయంత్ చౌదరి)

అంతకుముందు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... భౌగోళిక నైపుణ్య కేంద్రంగా తెలంగాణాను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యంగ్ ఇండియా, స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని శ్రీధర్ బాబు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

MSL

PLANE CRASH

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనలో మృతి చెందిన వారిలో 99 మంది డి.ఎన్.ఏ నమూనా పరీక్షలు పూర్తయ్యాయి. 64 మృతదేహాలను బంధువులకు అప్పగించారు. డి.ఎన్.ఏ సరిపోలిన మృతుల బంధువులకు సమాచారం అందించామని ప్రభుత్వ ఆసుపత్రి అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ రజనీష్ పటేల్ తెలిపారు.

NSD

EVE. IMD-WEATHER

సౌరాష్ట్ర, కచ్ లోని కొన్ని ప్రాంతాల్లో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే వచ్చే రెండు, మూడు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్ గడ్, కోస్తా కర్ణాటక, పశ్చిమబెంగాల్, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, ఒడిషా, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్ష పాతం వుంటుందని కూడా ఆ శాఖ పేర్కొంది. బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లలో రేపు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐ.ఎమ్.డి తెలిపింది. ఢిల్లీ, ఎన్.సి.ఆర్ ప్రాంతాల్లో 20వ తేదీ వరకు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

ఎన్.ఎస్.డి.

UP-BLAST

ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలోని రజబ్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో  బాణాసంచ తయారీ కేంద్రంలో పేలుడు జరిగి నలుగురు మహిళలు మరణించారు. మరో ఆరుగురు గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టారు.

YOGA DAY PREPARATIONS

జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ సంవత్సరం అధికారిక ప్రధాన వేడుకను విశాఖపట్నంలో నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సీనియర్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష క్షేత్ర తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఆయుష్ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రతినిధి బృందం RK బీచ్, రిషికొండ బీచ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం, GITAM విశ్వవిద్యాలయం వంటి ప్రధాన వేదికలను సందర్శించింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**PM CANADA VISIT**

Prime Minister Narendra Modi has embarked on a visit to Kananaskis, Canada this evening after succesfully concluding his visit to Cyprus. During the two day visit at the invitation of Canadian Prime Minister Mark Carney, Mr Modi will participate in the G-7 Summit and also hold bilateral meetings. This would be Prime Minister's 6th consecutive participation in the G-7 Summit. Prime Minister will exchange views with leaders of G-7 countries, other invited outreach countries and Heads of International Organisations on crucial global issues. These issues include energy security, technology and innovation, particularly the AI-energy nexus and Quantum-related issues.

Our correspondent reports that the Group of Seven is an informal grouping of seven of the world's advanced economies - France, United States, United Kingdom, Germany, Japan, Italy and Canada and the European Union. Its members meet annually at the G7 Summit to discuss global economic and geopolitical issues. The focus areas of the G7 Summit this year will include protecting communities and the world, building energy security and accelerating the digital transition and securing the partnerships of the future. India has been regularly invited to the Outreach session of the G7 Summit in the past few years. New Delhi has always brought the issues of Global South to the fore during its interventions made at the previous G7 Summits. At last year's Summit, Prime Minister Modi, had joined other invited countries in the G7 Summit to discuss critical topics such as artificial intelligence, energy, Africa, and the Mediterranean.

## GOVT-CENSUS:

The Union Government today issued notification to conduct the Census. The notification issued by the Home Ministry said, the reference date for the census shall be 1st March 2027, except for the Union territory of Ladakh and snow-bound non-synchronous areas of the Union territory of Jammu and Kashmir and the States of Himachal Pradesh and Uttarakhand. This Census will mark the 16th national Census since its inception and the eighth since India's independence. The Census will be conducted in two phases. The phase one is House listing Operation, in which housing conditions, assets and amenities of each household will be collected. In the second phase which is Population Enumeration, the demographic, socio-economic, cultural and other details of every person in each household will be collected. In this Census, Caste enumeration will also be done. For Census activities, about 34 lakh enumerators and supervisors and around 1.3 lakh Census functionaries will be deployed. The ensuing Census will be conducted through digital means using mobile applications. NSD 14

## BJP- KARNATAKA GOVT

BJP today hit out at the Congress led Karnataka government for its decision to again conduct caste census in the state. Addressing media in New Delhi, senior BJP leader and Union Minister Bhupender Yadav alleged that for Congress, OBCs are merely a vote bank. He questioned the Karnataka government that an amount of 165 crore rupees was spent earlier on the caste census for which who is accountable for the misuse of government funds. He said, the decision of resurvey in Karnataka is merely a political cover which is being done by the Congress to mislead some sections of society. Mr. Modi also alleged that Congress has always betrayed the OBC community adding that and if the party was sincere then why any commission was not formed after the Kaka Kalelkar Commission.

**( Byte- Bhupender Yadav) https://youtu.be/cCdQOXybw0A**

The Minister also said that the highest civilian award of Cyprus - the Grand Cross of the Order of Makarios III given to the Prime Minister Narendra Modi is a moment of pride for India. He added that it is the 23rd such honour which has been given to Mr Modi at the international level.

## EVE. IMD-WEATHER

The India Meteorological Department (IMD) has forecast heavy to extremely heavy rainfall at isolated places over Saurashtra and Kutch tomorrow. Parts of Arunachal Pradesh, Chhattisgarh, Coastal Karnataka, Gangetic West Bengal, Gujarat,

Konkan, Goa, Madhya Maharashtra, Odisha, and northeastern states are also expected to witness heavy rainfall during the next 2-3 days. IMD further predicted thundersqualls and gusty winds in places over Bihar, Jharkhand, Madhya Pradesh, and Rajasthan tomorrow. IMD further added that Delhi-NCR is likely to experience light to moderate rainfall accompanied by thunderstorms, lightning, and gusty winds till the 20th of this month.

**UP-BLAST**

At least four women lost their lives and more than six others sustained injuries in an explosion at a firecracker unit in Amroha, Uttar Pradesh. The incident took place in Rajabpur police station area. Local police have arrived at the spot and shifted the injured women to a nearby hospital for treatment. A probe committee has been constituted to investigate the incident, the circumstances and the causes that led to the explosion.